బహిరంగ చర్చకు దామోదర్ వెనుకడుగు

- చర్చకు ఎవరూ రాకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత
- వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించమన్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి
- చర్చకు వచ్చే ధైర్యం లేనప్పుడు సవాల్ విసరడమెందుకు?

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక కన్వీనర్ తాటిపాముల దామోదర్ సవాల్ చేసి, చర్చకు రాకుండా వెనుకడుగు వేశారు. చర్చకు వచ్చే ధైర్యం లేనప్పుడు సవాల్ విసరడమెందుకని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ప్రశ్నించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక కన్వీనర్ చేసిన సవాల్‌ను స్వీకరించిన చక్రపాణి శనివారం అంబేద్కర్ చౌక్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమై వచ్చారు. బతుకమ్మ చీరెల బకాయిలపై అసలు వాస్తవాలను బహిరంగ చర్చలో చర్చిద్దామని శుక్రవారం వెల్లడించి, శనివారం ఉదయం 10.30 గంటలకు వచ్చి కూర్చున్నారు. ఐక్యవేదిక కన్వీనర్ తాటిపాముల దామోదర్ తనపై వ్యక్తిగతంగా చేసిన ఆరోపణలు, బతుకమ్మ బకాయిలపై చర్చకు సిద్ధమంటూ ఒక గంట పాటు కూర్చున్నారు. అయితే ఐక్యవేదిక సంబంధించిన వారు ఎవరూ అటువైపునకు రాకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, విలేకరులతో మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో అన్ని రంగాలకు సంబంధించి కన్వీనర్‌గా ఉండాల్సిన వ్యక్తి ఒక పార్టీకి వత్తాసు పలుకుతూ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని, అలాగే బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఇచ్చిన సవాల్‌ను స్వీకరించి తాను వచ్చానని పేర్కొన్నారు. ఏడాది కాలంగా వస్త్రోత్పత్తి ఆర్డర్లు రాకపోవడంతో పాత బకాయలు పరిశ్రమ గాడిన పడుతుందన్న ఉద్దేశంతో మాట్లాడితే తన వ్యక్తిగత ఖాతాను బయటపెట్టి తనను డ్యామేజ్ చేశారని పేర్కొన్నారు. అయినా తాము వ్యక్తిగతంగా పోవడం లేదన్నారు. ఇక ముందు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, వస్త్ర పరిశ్రమను వస్త్ర పరిశ్రమ లాగానే ఉంచాలని దామోదర్‌కు సూచించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కాపాడుకోవాలని, వారి జీవితాలకు బంగారు బాటలు వేయాలని, కార్మికులకు అండగా నిలవాలని కానీ, చిల్లర మాటలతో ఎవరో నాయకులు చెపితే వీరు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. 365 రోజులు కార్మికులకు పని కల్పిస్తామని, వస్త్ర పరిశ్రమను ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఆదుకుని ఉపాధి కల్పించిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు పెట్టి ఎంతగానో వస్త్ర పరిశ్రమ మనుగడకు కృషి చేసిందని కావాలంటే అలా చేయాలి కాని, వస్త్ర పరిశ్రమ మనుగడను దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వస్త్ర పరిశ్రమను కాపాడేదే కేసీఆర్ నాయకత్వంలోని కేటీఆర్‌తోనే సాధ్యపడుతుందన్నారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు అడ్డగట్ల మురళి, మాజీ కౌన్సిలర్లు దార్ల సందీప్, అన్నారపు శ్రీనివాస్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, కొండా శంకర్, పోరండ్ల రమేశ్, సదానందం, దూస రాజేశం పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన ఉండాలి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య

మాట్లాడుతున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య

వేములవాడ, ఫిబ్రవరి 22 : మానవ హక్కులపై న్యాయవాదులు, న్యాయమూర్తులతో పాటు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అన్నారు. శనివారం వేములవాడ కోర్టు ఆవరణ లోని బార్ కార్యాలయంలో న్యాయవాదులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ, మానవ హక్కులపై అవగాహన లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. వారికి రక్షణ కల్పించడానికే మానవ హక్కుల కమిషన్ ఏర్పడిందన్నారు. మాన హక్కులను కాలరాసే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మానవ హక్కుల కమిషన్‌కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్‌కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్‌రావు, పోత్తూరు అనిల్‌కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, లింగాల నారాయణరావు, శ్రీనివాస్, నరేశ్, సుదర్శన్, నాగేంద్రబాబు, జనార్దన్, అన్నపూర్ల, సుజాత ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుల వేతనాలు పెండింగ్

జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గణేశ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 22: జిల్లా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుల వేతనాలు పెండింగ్‌లో పడ్డాయని జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నల్ దాస్ గణేశ్ అన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కార్మికులకు తిప్పలు తప్పడం లేదని, సోమవారంలోగా పెండింగ్ వేతనాలు అకౌంట్లలో జమ కాకపోతే మంగళవారం నుంచి అత్యవసర సేవలతో అన్ని విధులు నిలిపివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా జీపీ యూనియన్ రాజన్నసిరిసిల్ల కమిటీ ఆన్‌లైన్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, గణేశ్ మాట్లాడారు. శనివారం జీపీ యూనియన్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ రామారావును కలిసి వినతిపత్రం ఇవ్వగా, ఆయన జిల్లా ఇన్‌చార్జి పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, మాట్లాడితే జిల్లాలో పెండింగ్ వేతనాలు లేవని, డిసెంబర్ వరకు క్లియర్ చేశామని చెబితే మరి సీఐటీయూ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాల కోసం కార్మికులు ధర్నా ఎందుకు చేశారని అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కలెక్టర్ సమగ్ర విచారణ చేసి, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య, మండలాధ్యక్షులు బూర శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్, అక్కల అంజయ్య, నరపురం నర్సయ్య, న్యాత నర్సయ్య, సందెల మహేశ్, ముదిగం అనిల్, ఎం నరేశ్, కాసర్ల భూపాల్, లక్ష్మీనర్సయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు

ముస్తాబాద్, ఫిబ్రవరి 22 : మండలంలోని ఆవునూర్ గ్రామంలో శుక్రవారం గృహిణి రామగిరి సునీత ఆత్మహత్య ఘటనపై మృతురాలు రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. ఆవునూర్ గ్రామానికి చెందిన సునీత-నగేశ్ దంపతులు కొన్నేళ్లుగా గ్రామంలో హోటల్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారికి కూతురు శ్రీవాణి, కుమారుడు బబ్లు ఉన్నారు. మృతురాలి వద్ద లభించిన సూసైడ్ నోట్‌లో అప్పులు ఇచ్చిన వారి వేధింపులే తన ఆత్మహత్యకు కారణమని పేర్కొనందున ఆమె రాసిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

సూచనలు చేస్తున్న ఉమారాణి

ముస్తాబాద్, పిబ్రవరి 22 : ఆంగన్‌వాడీ కేంద్రాలు ఆరోగ్యవంతమైన సమాజంకు మార్గదర్శకం కావాలని సిరిసిల్ల ఐసీడీఎస్ సీడీపీవో ఉమారాణి సూచించారు. ముస్తాబాద్ గూడెం సెక్టార్లలోని ఆయాలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లు, ఆయాలు సమన్వయంతో పని చేసి, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఆరోగ్యవంతులుగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల సూపర్‌వైజర్ అంజలి, వివిధ గ్రామాల ఆయాలు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్

కోనరావుపేట, ఫిబ్రవరి 22 : మండల కేంద్రానికి చెందిన పాకాల శ్రీకాంత్‌గౌడ్ తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల గౌడ్ నియామకపత్రాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మండల, జిల్లా నాయకులు, రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్ఐగా పదవీబాధ్యతలు స్వీకరించిన బాలు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 22 : వేములవాడ రూరల్ మండల ఆర్ఐగా బాలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రుద్రంగి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన బాలు ప్రమోషన్‌పై ఆర్ఐగా బాధ్యతలు చేపట్టారు. పనిచేసిన ఆర్ఐ రవి ప్రమోషన్‌పై సిద్దిపేటజిల్లాకు బదిలీ అయ్యారు.

వెంకటాంపల్లి గ్రామం ఇందిరమ్మ ఇండ్లకు పైలెట్ ప్రాజెక్ట్

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 22: మండలంలోని వెంకటాంపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వవిప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంకటాంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడంతో పాటు అధికారులు భూమిపూజ చేశారు. ఏడీ కాజ మొహుముద్దీన్, ఏఈ ఎం రాజమోహన్, పంచాయతీ కార్యదర్శి మనీషాతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు

చిన్నారితో కేక్‌కట్ చేయిస్తున్న సిబ్బంది

బోయినపల్లి (వేములవాడ) ఫిబ్రవరి 22: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ నిర్మల సూచించారు. శనివారం బోయినపల్లి మండల అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్ భవానీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న విద్య వాటి విధానాలను తెలియజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల్లో పాఠశాల పట్ల ఉత్తేజాన్ని నింపేందుకు పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహించి, మంచి బలవర్ధకమైన ఆహారాన్ని అందజేస్తున్నామన్నారు. దీనిలో భాగాంగ చిన్నారి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ భవాని,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రైతుల వినతి

బోయినపల్లి, (వేములవాడ) ఫిబ్రవరి 22 : ఎండాకాలం లో నీటి ఎద్దడిని నివారించేందుకు కాల్వల ద్వారా చెరువులు నింపాలని శనివా రం విలాసాగర్ రైతులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. శనివారం ఎమ్మెల్యేను కరీంనగర్‌లో కాంగ్రెస్ నాయకులు, రైతులు కలిశారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి ఎద్దడి ప్రమాదం పొంచి ఉందని వివరించారు. కాలువల ద్వారా విలాసాగర్ సాగర్ గ్రామ చెరువును నీటితో నింపాలని కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో ఇందుకు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ కుమార్, సంపత్ రావు తదితరులు ఉన్నారు.

భగీరథ 'మురుగు' బయటకు

'నమస్తే' కథనానికి స్పందన

చెరువులోకి వదుతున్న గాజులబావి నీరు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 22 : బొప్పాపూర్ జక్కుల చెరువులోని గాజులబావిలో చేపలు చనిపోయి దుర్గంధపూరితంగా తయారైన నీటిని మోటర్లతో శనివారం తోడేశారు. ఇదే విశయం భగీరథ నీటికి మురుగు ముప్పు పేరిట 'నమస్తే తెలంగాణ'లో శనివారం ప్రచురితం కాగా, అధికారులు స్పం దించారు. ఉదయమే చనిపోయిన చేపలను తీసేసి అందులో ఉన్న మురుగు నీరును తోడి బావి చుట్టూ, లోపల బ్లీచింగ్ వేస్తున్నామని తెలిపారు.

ఇష్టపడి చదవండి..

వేములవాడ, ఫిబ్రవరి 22 : ఇష్టపడి చదివి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని వ్యక్తిత్వ వికాస నిపు ణుడు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యా ర్థులకు శనివారం ఆయన మోటే షన్ క్లాస్ నిర్వహించారు. విద్యా ర్థులు చక్కటి ప్రణాళికతో, ఎటువంటి భయం, ఒత్తిడి లేకుండా ఇష్టపడి చదవాలన్నారు. తద్వారా జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భూక్యా బాన్సాజీ, మానువాడ శంకర్, ఉపాధ్యాయులు హరికృష్ణ, జయంత్, సత్యనారాయణ, బాబురాజ్, మాధవి, సరిత, రాధిక, సరళ, స్వాతి, అరుంధతి, సవిత ఉన్నారు.

చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రాణీప్రసాద్

కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : సామాజిక సమస్యలు, మెడికల్ సమస్యలు, వ్యాధులు పిల్లల మానసిక వికాసం సంబంధించి కవిత్వం రాయడంపై చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు డా. కందేపి రాణీప్రసాద్‌కు జ్ఞాపికను అందజేశారు. 25 ఏండ్లుగా ఆమె చేస్తున్న కృషికి గాను రాణీప్రసాద్ గుర్తింపు పొందిందని వారు వెల్లడించారు. పలువురు ఆమెను శనివారం అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వేతనాలు ఇప్పించండి

వేములవాడ, ఫిబ్రవరి 22 : గత ఎనిమిది నెలలుగా జీతాలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఇరిగేషన్ హెల్పర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వేములవాడలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత ఎనిమిది నెలలుగా సప్లమెంటరీ వేతనాలు రావడం లేదని, దీంతో పూట గడవడం సైతం కష్టంగా మారిందని వారు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు, ఎండీ మాక్బూల్, శంకరయ్య, శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మయ్య, మంతాజ్, మారుతి, రవి, ప్రకాశ్, విఠల్, అమిత్ పాల్గొన్నారు.

ఘనంగా నర్సింహారెడ్డి వర్ధంతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 22: రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి వర్ధంతి వేడుకలను అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు చక్రదర్‌రెడ్డి, బాణపురం రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూపాతిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుళ్లపల్లి నర్సింహారెడ్డి, హన్మంతరెడ్డి, బీమా నీలిమారెడ్డి, మడుపు ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఉప్పుల లక్ష్మారెడ్డి, భూపాల్‌రెడ్డి ఉన్నారు.

రంజాన్ ఏర్పాట్లు చేయాలి

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 22 : మార్చి 1 నుంచి ప్రారంభమయ్యే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రమ్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జామే మసీదు అధ్యక్షుడు నవాబ్ ఖాన్, మసీద్ అధ్యక్షుడు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, బషీర్, కమిటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రజాక్, ఉమర్, కోశాధికారి ముషాహిద్, సత్తార్ ఉన్నారు.

అధికారుల తీరుపై బీఆర్ఎస్ నాయకుల నిరసన

ముస్తాబాద్ లింగంకుంట వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన

ముస్తాబాద్, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని లింగంగుంట నీటిని అధికారులు విడుదల చేయడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు లింగంకుంట తూషెటర్ లేపడంతో విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న అఖిలపక్ష నాయకులు. లింగంకుంటలో పూర్తి స్థాయి నీరు రాకపోవడంతో ఉన్న నీరు విడుదల చేస్తే ప్రాంతంలో ఉంటే రైతుల పంటలకు ప్రమాదం వచ్చే ఆవకాశం ఉందని, ఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులతో మాట్లాడి వెంటనే గేటు మూసివేయాలని కోరారు. అధికారులు దిద్దుబాటు చర్యగా సిబ్బందికి చెప్పి గేటును మూయించారు. అయినా నీళ్లు లీకేజ్ అవుతుండడంతో గడ్డి కట్టలు, మట్టితో తొక్కించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లింగంకుంట గేటును ఎన్నడై కూడా తెరవ లేదని, కుంటనిండిన తర్వాత నీళ్లు జాలు బాగా వస్తాయని ఆ నీరు ముస్తాబాద్ చెరువుకు చేరుతాయన్నారు. అధికారులు ఇలా నీటిని విడుదల చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ముస్తాబాద్‌కు తాగునీటికి సాగునీటికి దాదాపు 70 శాతం ఈ లింగంకుంట నీళ్లు ఉపయోగపడతాయని, కుంటలో 20 శాతం నీళ్లు కూడా లేవని పేర్కొన్నారు, అవగాహన లేమితో అధికారులు ఇలా చేయడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహ్మారెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మనోహర్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు స్వామి, నరేంద్రచారి, రైతులు ఉప్పలయ్య, తిరుపతి, మల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

పోలీసుల పహారాలో అంత్యక్రియలు..

కోనరావుపేట, ఫిబ్రవరి 22 : వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, రెండు రోజుల పాటు మార్చురీలోనే శవం ఉంచి గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులు హైడ్రామ సృష్టించిన ఘటన తెలిసిందే. ఈ మేరకు ఇరువర్గాల మధ్య రాజీ కుదరడంతో పోలీసుల పహారా మధ్య శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని బావుసాయిపేట గ్రామపరిధిలోని రామన్నపల్లెలో గంగిరెద్దుల కాలనీకి చెందిన బత్తుల రేణుక(23) వివాహిత నాంపెల్లి గ్రామంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అలాగే నెల రోజుల క్రితం రేణుక భర్త మల్లయ్య రోడ్డుపై అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వీరి ఇరువురి మృతికి గ్రామానికి చెందిన అంజయ్య కారణామని ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని భారీ బందోబస్తు నిర్వహించారు. రెండు రోజుల పాటు ఇరువర్గాలతో చర్చలు జరిపినా, వినకపోవడంతో రెండు రోజుల పాటు వేములవాడ లోని మార్చురీలోనే శవం ఉండిపోయింది. శనివారం ఇరువర్గాల మధ్య రాజీ కుదరడంతో బాధిత కుటుంబ సభ్యులు వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం రేణుక మృతుదేహాన్ని పోస్టుమార్టం చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా పోలీసుల పహారా మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. రెండు రోజుల పాటు శవంతో హైడ్రామ సృష్టించి మూడో రోజు అంత్యక్రియలు పూర్తికావడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

ప్రారంభమైన వజ్రోత్సవ వేడుకలు

హన్మాజీపేట పాఠశాలలో జరుగుతున్న కబడ్డీ పోటీల్లో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 22: మండలంలోని హన్మాజీపేట పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులతో పాఠశాల సందండి నెలకొంది. పూర్వ విద్యార్థులకు కబడ్డీ, చెస్, మ్యూజికల్ చేర్ పోటీలను నిర్వహించారు. కబడ్డీలో విజేతగా మామిడిపల్లి, రన్నర్‌గా లింగంపల్లి జట్లు నిలిచాయి. అలాగే చెస్ పోటీలు ఇంకా కొనసాగుతున్నాయి. నేడు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు జరుగుతాయని నిర్వాహక కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కరాటేలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బహుమతులు అందుకుంటున్న విద్యార్థునులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 22 : మండలంలోని రహీంఖాన్‌పేటలోని దర్శ పాఠశాల విద్యార్థులు ఈ నెల 16న జిల్లా కేంద్రంలో నిర్వహించిన కుంపు స్పాయిరింగ్‌లో బంగారు పతకం సాధించడం సంతోసంగా ఉందని ప్రిన్సిపాల్ గంగాధర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, పాఠశాలకు చెందిన విద్యార్థునులు జిల్లా స్థాయిలో నిర్వహించిన కుంపు స్పాయిరింగ్ పోటీలో పత్తెం వినూత్న, మామిడి లాస్య, దుమాల అక్షర కాంస్య పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించి విద్యార్థునులతో పాటు మాస్టర్ పెద్ది రాజును అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరాజం మాట్లాడుతూ, కార్పోరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యా బోధన చేస్తున్నామని, తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చదివించాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలి

తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్

మాట్లాడుతున్న నాయకులు మూశం రమేశ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : పవర్‌లూం కార్మికులకు కూలీ పెంచాలని ఈ నెల 24న సోమవారం సిరిసిల్లలోని పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ పవర్లూం వర్కర్స్ యూనియన్. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్ కోరారు. ఈ మేరకు శనివారం సిరిసిల్లలోని చంద్రంపేటలో పవర్‌లూం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రమేశ్ మాట్లాడుతూ, కార్మికుల కూలీ పెంచకపోవడంతో పెరిగిన ధరలకు వేతనాలు సరిపోక కార్మికులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులకు లోనయి అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రస్తుత ధరలకు అనుకూలంగా నెలకు 20 వేల వేతనం వస్తేనే కుటుంబం అంతంత మాత్రాన గడిచే పరిస్థితి ఉందన్నారు. కానీ, పాలిస్టర్ వస్త్రాన్ని ఉత్పత్తి చేస్తున్న కార్మికులకు నెలకు రూ. 10వేల వేతనం కూడా రావడం లేదన్నారు. అటు అధికారులు ఇటు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనం వచ్చేలా కూలీ పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఒగ్గు గణేశ్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి నక్క దేవదాస్, 100 మంది కార్మికులు పాల్గొన్నారు. అనంతరం చంద్రంపేట పవర్లూం వర్కర్స్ యూనియన్ ఏరియా కమిటీ 15 మందితో ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

కొనుగోలు కేంద్రాన్